అగ్నికి ఆహుతవుతున్న బస్సులు

కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం.. 3బస్సులు దగ్ధం

మూసాపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలో పార్కింగ్ చేసి ఉన్న 3బస్సులు దగ్ధమయ్యాయి. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద భారతీ ట్రావెల్స్‌కు చెందిన బస్సులను పార్కింగ్ చేస్తూ ఉంటారు. అయితే సోమవారం వాటిలో మూడు బస్సులకు నిప్పంటుకుంది. అక్కడే ఉన్న ట్రావెల్స్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై మరో 4బస్సు లను పక్కకు తీసుకెళ్ళారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అం దించారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ సందఘటన ప్రమాదవశాత్తు జరిగిందా ? లేదంటే ఎవరైనా నిప్పు అంటించారా ? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ వార్త

జపాన్ టోక్యోలో భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించిన ఒయు బృందం

జపాన్ బృందంతో ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ విద్యార్థులు

తార్నాక, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: బుద్ధుడి కాలం నుంచి సాంస్కృతికంగా జపాన్, భారత సంబధాలు పటిష్టంగా ఉన్నాయని జపాన్‌లో భారత రాయబారి సిబి జార్జ్ అభిప్రాయపడ్డారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్,ప్రొ.మురళీ ధర్ మిర్యాల నేతృత్వంలోని విద్యార్థుల బృందం టోక్యోలోని భారత రాయబార కార్యాలయంలో ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జపాన్.. భారత సంబంధాలను సిబి జార్జ్ వివరించారు. 6వ దశాబ్దం నుంచి భారత్‌కు జపాన్‌తో సంబంధాలున్నా యన్నారు. స్వతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జపాన్ నుంచే భారత జాతీయ సైన్యాన్ని నడిపారని గుర్తు చేశారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారికి జపాన్‌తో మంచి సంబంధం ఉండేదని వివరించారు. భారత వాహన రంగ అభివృద్ధిలో జపాన్ కంపెనీల పాత్ర చెప్పుకోదగ్గదని ఇందుకు సుజికి,టయోటా, కంపెనీలో ఉదహరణగా పేర్కొన్నారు. జపాన్ సహా ఆస్ట్రేలియా, అమెరికా, పసిఫిక్ స్టడీస్ కేంద్రాన్ని నెలకోల్పామని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ భారత రాయబారికి వివరించారు. ఒయూ విద్యార్థి సంక్షేమ వ్యవహారాల డీన్ ప్రొ.రాజేంద్రనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

జూపార్కు వెబ్ సైట్, యాప్‌ను ప్రారంభించిన మంత్రి

కార్యక్రమంలో పాల్గొన్న
రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు

చార్మినార్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు కొత్త వెబ్ సైట్,మొబైల్ యాప్‌ను సోమవారం అరణ్య భవనంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. జూపార్కుకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని ఈ వెబ్ సైట్‌లో రూపొందిం చారు.సందర్శకులు సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ఉండేందుకు జూపార్కు ప్రవేశం టికెట్ బుకింగ్,బ్యాటరీ వాహనాలు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయాన్ని వెబ్‌సైట్‌లో ఉంచామని జూ పార్కు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ అండ్ హెచ్ఓఎఫ్ఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్,అటవీ శాఖ విజిలెన్స్ ప్రధాన కన్జర్వేటర్ ఈలు సింగ్ మేరు,అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్ వేటర్ వినయ్ కుమార్,అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ సునీత భగవత్,రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నరెన్స్ రాజేంద్ర నిమ్జే, జూపార్కు క్యూరేటర్ ఎస్.రాజశేఖర్, డిప్యూటీ క్యూరేటర్ ఎ.నాగమణి,పిఆర్ఓ హెచ్.ఎం.హనీపుల్లా పాల్గొన్నారు.

సంపూర్ణ మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి ఆచార్య

పద్మశ్రీ పురస్కారం పొందిన రామకృష్ణారెడ్డికి ఆత్మీయ సత్కారం చేస్తున్న కొలుకలూరి ఇనాక్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఆచార్య బి.రామకృష్ణారెడ్డి సౌమ్యుడు, మృదుస్వభావి, మంచిమనిషి, దాతృత్వం, ఎవ్వరికీ హానితలపెట్టక, ప్రేమ మంచిమార్గం చూపిస్తూ ప్రతీ ఒక్కరితో ఆత్మీయంగా ఉండే సంపూర్ణ మానవత్వం మూర్తీభవించి వ్యక్తి ఆచార్య బి.రామకృష్ణారెడ్డి అన్న కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కొలుకలూరి ఇనాక్ ఇలాంటి మనుషులు చాలా అరుదుగా ఉంటారని, ఎన్నో భాషలకు సేవచేసి, ఎన్నో పరిశోధనలుచేసి ఉన్నత మానవుడుగా ఉన్న ఆయనకు పద్మశ్రీ పురస్కారం రావడం సబబు, చాలా సంతోషదాయకమంటూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సోమవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరం భారత ప్రభుత్వం ఆచార్య బి.రామకృష్ణారెడ్డికి ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఆయన ఏర్పాటు ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య ఇనాక్ సభాధ్యక్షుడు ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి, విశిష్ట అతిథులు జ్ఞాపికను ప్రదానం చేశారు.

గ్రేటర్‌లో పెరుగుతున్న
విద్యుత్ వినియోగం

గృహాలు, ఆఫీసుల్లో అధికంగా వాడకం * ఇప్పటికే 57ఎంయూలు చేరిన విద్యుత్ వినియోగం

ఏసీల వాడకం పెరగడం..
నగరం అసలే కాంక్రీట్ మయం.. ఏటికేటికి నిర్మాణాలు పెరుగుతుండటంతో అభివృద్ధి పేరిట పచ్చదనం కనుమరుగవుతుంది. ఈనేపథ్యంలో ఉష్ణోగ్రతల పెరుగుదల కన్పిస్తుంది. చెట్ల సంఖ్య తగ్గడతో చల్లధనం కోసం కూలర్లు, ఏసీలు వాడితే తప్ప వేసవి వేడి నుంచి ఉపశమనం పొందే వాతావరణం లేదు. ఇవన్నీ కరెంట్ వాడకం పెరిగేందుకు కారణమే. వినియోగదారులు పెరగడం, నగరం విస్తరించడం, ఏటా ఏసీలు వాడే వారి సంఖ్య వంటి కారణాలు విద్యుత్ డిమాండ్‌ను పెంచేస్తున్నాయి.



హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: సాధారణంగా వేసవి కాలంలో మండే ఎండలు ముందే దంచికొడుతుండటం తో ఫిబ్రవరి నెలలోనే రికార్డుస్థాయిలో విద్యుత్ వినియోగం నమోదువుతుంది. ఉదయం 10గంటల తర్వాత భానుడు భగభగలతో గ్రేటర్ జోన్‌లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతంది. భగ్గుమంటున్న ఎండలతో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు ఆన్ అవుతుండటంతో గ్రేటర్ జోన్ పరిధిలో గతవారం రోజులగా విద్యుత్ వినియోగం 55నుంచి 60 మిలియన్ యూనిట్లు (ఎంయూ)లకు చేరుకుంటుంది. గత సంవత్సరం ఫిబ్రవరిలో 45 ఎంయూలు నమోదైతే ఈసంవత్సరం 55ఎంయూల వినియోగం నమోదైంది. గత నెలతో పోలిస్తే ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం మరింత పెరుగుతందని తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్పీడీసీఎల్) అధికారులు తెలుపుతున్నారు. వినియోగం రికార్డు స్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో 220 సబ్ స్టేషన్‌ల పనితీరు,డిమాండ్,సప్లైలపై ప్రతి రోజూ ఉన్నతాధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే మార్చి నుంచి మే వరకు వాతావరణం ఉష్ణోగ్రతలు ఇలానే ఉండవచ్చునని వాతవరణ అధికారులు తెలుపుతున్న నేపథ్యంలో ఈసవత్సరం 705 నుంచి 75ఎంయూల విద్యుత్ నమోదవుతుందని టిఎస్ఎస్పీడీసీఎల్ అధికారులు తెలుపుతున్నారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాన్స్ ఫార్మర్లపై లోడ్ పడకుండా పలు ప్రాంతాల్లో మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు.

గృహాలు కార్యాలయాల్లో పెరిగిన విద్యుత్ వాడకం.. డిమాండ్ ఏస్థాయిలో పెరిగిన సబ్‌స్టేషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఏజీకాలనీలోని స్కాడా భవనం నుంచి ఆపరేషన్ అధికారులు నిరంతరం సర్కిళ్ల వారీగా నమోదవుతున్న విద్యుత్ వినియోగంపై దృష్టి కేంద్రీకరించారు. హైదరాబాద్ సెంట్రల్ సౌత్, సైబర్ సిటీ, సికింద్రాబాద్, బంజారాహిల్స్, రంగారెడ్డి ఈస్ట్, వెస్ట్, నార్త్ సర్కిళ్ల పరిధిలో విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతుంది. గ్రేటర్ జోన్‌లో సాధారణంగా 50-55 ఎంయూలు నమోదవుతుంది.

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో గృహాలు ఆఫీసులు, ప్రైవేట్ కంపెనీల్లో ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ డిమాండ్ ఎక్కువగా నమోదవుతోందని ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు.

గగన్‌పహాడ్ నుంచి శ్రీశైలంకు బయలు దేరిన శివస్వాములు

గగన్‌పహాడ్ నుంచి శ్రీశైలంకు
పాదయాత్రతో బయలు దేరిన శివ స్వాములు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్‌పహాడ్‌కు చెందిన శివ స్వాములు గగన్ పహాడ్ నుంచి శ్రీశైలం శైవ క్షేత్రానికి పాదయాత్రతో నడుచుకుంటూ బయలు దేరి వెళ్లారు.సూరెడ్డి శివారెడ్డి గురుస్వామి,గోపీ గురుస్వామి,సీను స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.దాదాపు యాభై ఆరు మందిశివ స్వాములు పరమ శివుడిని దర్శించుకునేందుకు కాలినడకన సూరెడ్డి శివారెడ్డి గురుస్వామి సమక్షంలో గగన్‌పహాడ్ నుంవి శ్రీశైలం పుణ్య క్షేత్రానికి తరలి వేశారు.ఈ కార్యక్రమంలో బాబు, రాజ్, గురుస్వామి, అమర్, మొగటి, రాజు, మోను, రాము, చింటూ, రేవంత్, అంజన్‌రెడ్డి, రఘు, మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఓయో లాడ్జిలో ఆత్మహత్య

అల్వాల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఓయో లాడ్జిలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఓల్డ్‌అల్వాల్‌లో నివాసం ఉంటున్న శ్రీకాంత్(28) దూలపల్లిలోని బజాజ్ సర్వీస్ సెంటర్ నందు క్యాషియర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి పెళ్ళి కాక పోగా వివాహిత మహిళతో సంబందం ఉంది. మూడు రోజులు పాటు ఇరువురు ఇతర ప్రాంతాలకు తిరిగి వచ్చారు. ఆదివారం రాత్రి వీరు అల్వాల్‌లోని సాయిబాబ నగర్ కాలనీలోని ఓయో లాడ్జిలో దిగారు. సోమవారం ఉదయం మహిళ వెళ్ళి పోవడం జరిగింది. మద్యాహ్నం లాడ్జి సిబ్బంది శ్రీకాంత్ ఉరి వేసుకుని ఉండడాన్ని గమనించారు. కేసు నమోదు చేసుకుని ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు విచారిస్తున్నారు.

నడుస్తున్న కారుకు మంటలంటుకొని దగ్ధం

డ్రైవర్ అప్రమత్తతతో ప్రాణాలతో బయట పడ్డ ప్రయాణికులు

గండిపేట్ ఎంజివిటి కళాశాల ముందు దగ్ధమవుతున్న కారు
మంటలు ఆర్పుతున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది దృశ్యం

నార్సింగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : నడుస్తున్న కారులోంచి ఒక్కసారిగా మంటలు ఎగిసి పడి కారు మొత్తం బుగ్గిపాలైంది. డ్రైవర్ అప్రమత్తతతో అందులోని ముగ్గురు వ్యక్తులు తృటిలో ప్రాణాలతో బయట పడ్డాడు. వివరాలలోకి వెళితే.. గండిపేట్ మండలం హైదర్షాకోట్ గ్రామానికి చెందిన మదన్ గౌడ్ ఇటీవల మాదాపూర్‌లో బిఎండబ్ల్యు కారును రూ.6లక్షలు కొన్నాడు. సోమవారం మధ్యాహ్నం ఆ కారులో తన ఇద్దరు స్నేహితులతో కలిసి నార్సింగి నుంచి శంకర్‌పల్లి వైపుకు వెళ్తుండగా గండిపేట్‌లోని ఎంజివిటి కళాశాల వద్దకు రాగానే కారులోంచి పొగలు రావడం గమనించాడు. వెంటనే కారును పక్కకు నిలిపి అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు కిందకు దిగారు. నిమిషాల వ్యవధిలోని మంటలు ఎగిసి పడి కళ్లముందే కారు మొత్తం బుగ్గపాలైంది. స్థానికులు 100.కు ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పి వేశాయి. కానీ అప్పటికే కారు మొత్తం బూడిదయ్యింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయని పలువురు కారు మెకానిక్‌లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం కృషి

కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

డివిజన్‌లో పాదయాత్ర
నిర్వహిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేటలో కొత్త సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, మరమ్మతుల పనులు, అదే విధంగా కొత్త వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బిజెపి నాయకులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీకి సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించటానికి అన్ని విధాల పాటు పడుతున్నానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడిగే జనార్దన్, మల్లేష్ యాదవ్,రఘు ముదిరాజ్, ఏ.రవి,పి. మురళి, శ్రీధర్ ముదిరాజ్, వినోద్ ముదిరాజ్, ఎం.కృష్ణ, జిహెచ్ఎంసి ఎఇ బల్వంత్‌రెడ్డి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణ కోసం కంటివెలుగు: ప్రభుత్వవిప్ గాంధీ

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టాలని అన్ని ప్రాంతాల్లో మంచి ఫలితాలను ఇస్తుందని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో గల సగర సంఘం కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ రోజాదేవి రంగారవుతో కలిసి ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు సెంటర్లఓ జరుగుతున్న వైద్యం వివరాలను వైద్యం కోసం వచ్చే వారిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు పలు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు ఎటువంటి ఇబ్బందిలేకుండా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని గాంధీ సూచించారు. మానవ అవయవాలలో అతి ప్రధాన అవయవం కన్ను అని, తెలంగాణాలో అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్న, ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చులేకుండా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, జి.పెద్దభాస్కర్‌రావు, ఎన్.చంద్రకాంత్‌రావు, హరినాథ్, ఆంజనేయులు, దయాసాగర్, మోహన్‌రావు, చంద్ర మోహన్‌సాగర్, వెంకటస్వామిసాగర్, విద్యాసాగర్, శివ, కాలనీవాసులు పాల్గొన్నారు.

ముగిసిన 'ముఖేష్‌గౌడ్ స్మారక మల్లయుద్ధ' పోటీలు

విజేతలకు రూ.30లక్షల నగదు బహుమతి ప్రధానం

విజేతలకు చెక్ అందజేస్తున్న విక్రంగౌడ్, పోటీపడుతున్న మహిళా రెజ్లర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: నాలుగురోజులపాటు ఉత్కంఠ భరింతగా సాగిన ముఖేష్‌గౌడ్ స్మారక "మల్ల యుద్ధ" రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ముగిశాయి. బాలకేసరి, పురుషుల, మహిళల విభాగాల్లో ఓవరల్‌గా 17కేటగిరీలు పోటీలు నిర్వహించారు. మహిళల ఓపెన్ విభాగంలో రోహిణి సత్య శివాని పసిడి పతకం సాధించగా.. నేహా, రుహినా, భాను రజత కాంస్య పతకాలు దక్కించుకున్నారు. బాలకేసరి విభాగంలో షేక్‌అజీం బంగారు పతకం గెలుచుకోగా.. పర్వేజ్, పవన్‌లు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పురుషుల విభాగంలో భగీరత్ సింగ్ (38 కేజీలు), రవిభారత్ (42కేజీలు), కె.ఎస్.కిషన్ (48)కేజీలు, మహ్మద్ అబ్దుల్ (52 కేజీలు) లవకుశగౌడ్ (53 కేజీలు), డి.వినోద్ (57కేజీలు), అరవింద్‌కుమార్ (61కేజీలు)సయ్యద్ అబ్దుల్లా (65కేజీలు), మహేందర్‌కుమార్ (70కేజీల) తమ కేటగిరీల్లో బంగారు పథకాలు సాధించారు. ప్రతి విభాగంలో బంగారు పతకం సాధించిన రెజ్లర్‌కు రూ.1లక్ష, రజత పతకానికి రూ.50వేలు, కాంస్య పతకానికి రూ.25వేల నగదు బహుమతులు అందజేశారు. మహిళ ఓపెన్ విభాగం ఫైనల్స్,బహుమతుల ప్రధానోత్సవానికి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రేష్ఠ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,బిజెపి నాయకులు విక్రంగౌడ్‌తో కలిసి విజేతలకు ట్రోఫీలు ,నగదు బహుమతులు అందజేశారు. పేద ప్రజల గుండెల్లో స్థానం సాధించిన ముఖేష్‌గౌడ్ స్మారకార్థం భారీ స్థాయిలో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించిన విక్రంగౌడ్‌ను ఈసందర్భంగా ఈటెల అభినందించారు. మల్లయుద్ధ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తలపడిన 700మంది రెజ్లర్‌ల నుంచి ప్రతి విభాగంలో ఓఉత్తమ రెజ్లర్‌ను ఎంపిక చేసి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందించనున్నారు. రూ.5లక్షలను ఉపకార వేతనాల రూపంలో ఏడాదిపాటు ఇవ్వనున్నట్లు విక్రంగౌడ్ ప్రకటించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి జైలుశిక్ష

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మంది వ్యక్తులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ నాంపల్లి మెట్రోపాలిటిన్ న్యాయస్థానం సోమవారం తుది తీర్పును వెలువరిచినట్లు స్థానిక ట్రాఫిక్ సిఐ ధరావత్ నానూనాయక్ పేర్కొన్నారు. కార్వాన్‌కు చెందిన సి.వెంకటేశ్ గౌడ్, హయత్‌నగర్‌కు చెందిన శేఖరాచారికి రెండు రోజుల జైలుశిక్ష, రూ.3300 జరిమానా, జమిస్తాన్‌పూర్‌కు చెందిన మహ్మద్ యూనస్‌కు 4 రోజుల జైలు శిక్ష, రూ.2100 జరిమానా, వేస్ట్‌మారేడ్‌పల్లికి చెందిన మహ్మద్ సల్మాన్‌కు 12 రోజుల జైలు శిక్ష, రూ.3300 జరిమానా, రామంతాపూర్‌కు చెందిన ఈగ శ్రీనివాస్, నల్లకుంటకు చెందిన వేముల రవికి 3 రోజుల జైలు, రూ.3300 జరిమానా, రామ్‌నగర్‌కు చెందిన కమల్‌కుమార్ అగర్వాల్, పి.వివేక్‌రాజ్, రవితేజకు 6 రోజుల జైలుశిక్ష, రూ.3300 జరిమానా, ముషీరాబాద్‌కు చెందిన మహ్మద్ షబ్బీర్‌కు 5రోజుల జైలు శిక్ష రూ.2100 జరిమానా విధించినట్లు సిఐ వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం కిందకు వస్తుందని, ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బహుమతులు ప్రధానం చేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

మహాశివరాత్రికి దేవాలయాల ముస్తాబు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: అంగరంగ వైభవంగా శివరాత్రి పండుగను పురస్కరించుకుని స్థానికంగా ఉన్నటువంటి దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. ఖైరతాబాద్, రాజ్‌నగర్, సిఐబి క్వాట్టర్స్, మింట్ కాంపౌండ్, వీర్‌నగర్, తుమ్మలబస్తీ, ఇందిరానగర్, మహాభారత్ నగర్, శివాలయం, తదితర ప్రాంతాలలో ఆయా ఆలయాల నిర్వాహకులు శివరాత్రి పండుగ పర్వ దినానికి అంతా సిద్ధం చేసుకుంటున్నారు. కొందరు ఆలయాలకు ప్రముఖులను, మరికొందరు ప్రజాప్రతినిధులను, ఇంకొందరు అధికారులను అతిథిలుగా పిలుచుకోనున్నట్లు దేవాలయాల నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయాల నిర్వాహకులు సూచిస్తున్నారు. భక్తులకు ప్రధానంగా "శివుని" భక్తి భావన, ఉపవాసము ఉన్నవారు ఆ భగవంతుని ధ్యానంలో ఉంటారని వారు పేర్కొంటున్నారు.

స్వామి వివేకానంద తొలి ప్రసంగం హైదరాబాద్‌లోనే జరిగింది : పి.ఎల్.శ్రీనివాస్

మహబూబ్ కళాశాలలో వివేకానంద దేలో ప్రసంగిస్తున్న దయానంద

అడ్డగుట్ట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: స్వామి వివేకానంద తొలి శంకరావం హైదరాబాద్ నగరంలోనే జరిపారని రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోదమా దయానంద, మహబూబ్ కళాశాల అధ్యక్షుడు పి.ఎల్.శ్రీనివాస్‌లు తెలిపారు.స్వామి వివేకానంద డేను పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ మహబూబ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1893 ఫిబ్రవరి 13న మై మిషన్ టూ దా వెస్ట్ అనే అంశంపై స్వామి వివేకానంద తొలి చారిత్రక ప్రసంగం చేశారన్నారు. ఈ సదసు స్సకు యురోపియన్లు, మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేశ్ యాదవ్, కార్యదర్శి భగత్ వారనాసి తదితరులు పాల్గొన్నారు.

అనాధలకు దుప్పట్లు, వస్త్రాల పంపిణి

దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేస్తున్న సద్గుణాచారి తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోనున్న మాతృ దేవోభవ అనాధాశ్రమానికి విశ్రాంత లెప్రసీ, పారా మెడికల్ ఆఫీసర్లు దుప్పట్లు, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సోమవారం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు అక్కడి మానసిక వికలాంగులకు, అభాగ్యులకు రూ.లక్ష విలువైన దుప్పట్లు, టీ షర్టులతో పాటు ఇతర వస్త్రాలను అందజేసి మానవత్వం చాటారు. అదే విధంగా ఆశ్రమంలో వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ లైబ్రరీ వ్యవస్థాపకుడు హనుమంతరావు, విశ్రాంత లెప్రసీ, పారామెడికల్ ఆఫీసర్లు, ఉద్యోగులు సద్గుణా చారి, పి.సత్యనారాయణ, జి.సుధాకర్‌రెడ్డి, విద్యాసాగర్ రావు, బాలసుబ్రహ్మణ్యం, వి.సత్యనారాయణ, గురు ప్రకాశ్, వేణు గోపాల్, విశ్వనాథం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

రూ.69 కోట్లతో హుస్సేన్‌సాగర్ నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం

పనులను ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని సబర్మతినగర్‌లో హుస్సేన్‌సాగర్ నాలా రిటైనింగ్ వాల్ పనులను ఆయన ప్రారంభించి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎన్ఎన్‌డిపి నీటి పారుదల శాఖ ఏఈ శ్యామ్‌సుందర్, బిఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా, డివిజన్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాకేశ్ కుమార్, పోతుల శ్రీకాంత్.ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, స్థానిక బస్తీవాసులు జీవై.గిరి, మహ్మద్ యాసీన్, జహంగీర్, నర్సింగరావు మూదిరాజ్, ఎండి.గౌస్, చందు, బిఆర్ఎస్ కిరణ్‌కుమార్, వెంకటేశ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు. త్వరితగతిన నాలా రిటైనింగ్ వాల్ పనులను పూర్తి చేయిస్తామని రూ.69కోట్లతో కవాడీగూడ గోశాలనుంచి గోల్నాక నాలా వరకు ఈ రిటైనింగ్ వాల్ పనులు జరుగుతున్నాయన్నారు.

జె.బాపురెడ్డి మృతికి సంతాపం

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:విశ్రాంత ఐఎఎస్ అధికారి జె.బాపురెడ్డి మృతిపట్ల లోక్‌దళ్ పార్టీ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేసింది. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసింది. సోమవారం లోక్‌దళ్ కార్యాలయంలో సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా బాపురెడ్డి చిత్రపటానికి లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. పేదల కోసం పనిచేసిన ఐఎఎస్ అధికారి జె.బాపురెడ్డి అని కొనియాడారు. పాలనా పరమైన సంస్కరణల ద్వారా పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: నిజాంపేట్ సబ్‌స్టేషన్ 11కేవీ భవ్యాస్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు.11కేవీ ఫీడర్ పరిధిలోని నిజాంపేట్ ప్రధాన రహదారి,భవ్యాస్ ఆనంద్,ఈశ్వర్ విల్లాస్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ ఉండదు. అదే విధంగా 33/11కేవీ మైటాస్ సబ్‌స్టేషన్ 11కేవీ వెంకటసాయి ఫీడర్ పరిధిలోని వజ్ర నిర్మాణ్, వెంకటసాయి ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరుతున్నారు.

కేంద్రం గిరిజనులకు 10 రిజర్వేషన్లు అమోదించాలి

గన్‌పార్కువద్ద మాట్లాడుతున్న శ్రీనునాయక్

సైఫాబా ద్, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించిన 10 శాతం రిజర్వేషన్‌లను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి వెంటనే అమోదించాలని డిమాండ్ చేస్తూ గిరిజన విద్యార్థులు పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. సోమవారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు శ్రీనునాయక్ పోస్టు కార్డుల ఉద్యమాన్ని గిరిజన విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ ప్రారంభించిన చేనేత కార్మికుల సమస్యలపై ప్రారంభించిన పోస్టు కార్డు ఉద్యమం కోనసాగింపులో భాగంగా గిరిజన 10 శాతం రిజర్వేషన్‌ల కోసం ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఎపి పునర్వ్యవస్థీకరణ 2014 చట్టం ప్రకారం కేటాయించిన గిరిజన విశ్వవిద్యాలయంను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రవీందర్‌నాయక్, సంతోష్‌నాయక్, సురేష్‌నాయక్, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మైనంపల్లి

అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ విప్‌గా ఎన్నికైన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌ను రాజును సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీశీ కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ కౌన్సిలర్ నర్సా రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 11కేవీ ఎస్ఎంఎస్, ఆక్టైర్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా మంగళవారం విద్యుత్ ఉండదని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ల పరిధిలోని బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, రైసినియా అపార్ట్‌మెంట్, మమతా ఆసుపత్రి ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

శివసాయినగర్‌లో విశ్వనాథ్ సంస్మరణ సభ

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ప్రముఖ దర్శకుడు కళా తపస్వి విశ్వనాథ్ తెలుగు సినీ పరిశ్రమకు అందించిన సేవలు ఎనలేనివని మీర్‌పేట్ కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిన శివసాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వనాథ్ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఆమె విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నో సందేశాత్మక చిత్రాలను అందించిన సమాజానికి మేలు చేసిన విశ్వనాథ్ చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్యామ్, ప్రధాన కార్యదర్శి ఎంవి కృష్ణారావు, పద్మజ, శుభాంగిణి, రఘుశ్రీ, స్వరాజ్య లక్ష్మి, సంతోషి ఠాకూర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు : కార్పొరేటర్ శిరీషబాబురావు

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ శిరీష బాబురావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగడాల శిరీషబాబురావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లో ఉన్న శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను కార్పొరేటర్ శిరీష బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. అనంతరం ఆమె విద్యార్థులు చేసి ప్రాజెక్ట్‌లను చూసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు సుశీల్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జె.బాపురెడ్డి మృతికి సంతాపం

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:విశ్రాంత ఐఎఎస్ అధికారి జె.బాపురెడ్డి మృతిపట్ల లోక్‌దళ్ పార్టీ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేసింది. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసింది. సోమవారం లోక్‌దళ్ కార్యాలయంలో సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా బాపురెడ్డి చిత్రపటానికి లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. పేదల కోసం పనిచేసిన ఐఎఎస్ అధికారి జె.బాపురెడ్డి అని కొనియాడారు. పాలనా పరమైన సంస్కరణల ద్వారా పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని నార్సింగి విద్యుత్ సెక్షన్ ఎఇ సందీప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కోకాపేట్ 33/11 కేవీ విదునయత్ సబ్‌స్టేషన్ పరిధిలో కరెంటు కోత విధించబడుతుందని, ఇందుకు వినియోగదారులంతా తమకు సహకరించాలని ఏఈ కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే పాదయాత్ర : గజ్జల యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో పాదయాత్ర చేస్తున్నామని బిజెపి ఇంచార్జ్ గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. సోమవారం హైదర్‌నగర్ డివిజన్‌లోని అల్లాపూర్, జయభారతి నగర్, సెవెన్‌హిల్స్‌లలో 20వ రోజు ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు గజ్జల యోగానంద్ పాదయాత్ర చేశారు. ఎన్నో ఏళ్ళుగా ప్రజలను పట్టి పీడిస్తున్న డ్రైనేజి,నీటి సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వి.శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, వీరయ్యచారి, విజిత్‌వర్మ, నవీన్‌గౌడ్, శివకుమార్‌వర్మ, శ్రీనివాస్, రత్నకుమార్, చిన్నం సత్యం తదితరులు పాల్గొన్నారు.

మోండాలో కంటి వెలుగు ప్రారంభం

ఆదయ్య నగర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ఆకులరూప, తలసాని రవిందర్ యాదవ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజక వర్గం మోండా డివిజన్‌లోని ఆదయ్య నగర్ లైబ్రేరీలో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మాజీ కార్పోరేటర్ ఆకులరూప, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవిందర్ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరిక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు నాగేందర్, మహేశ్, నరి ్సంహ్మా, జయరాజ్, రాములు, నందు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలను నివారించవచ్చని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని అల్లాడి పెంటయ్య నగర్‌లలో పాఠశాల విద్యార్థులు, శానిటేషన్ సిబ్బంది నిర్వహించిన స్వచ్ఛ భారత్ ర్యాలీని ఆమె ప్రారంభించారు.

విజయవంతంగా 'కంటి వెలుగు

డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: రిజీనల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ (కోటి) ఆధ్వర్యంలో కాచిగూడలోని విక్రమ్‌నగర్ కమ్యూనిటి హాల్‌లో చేపట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమం విజయవంతంగా కోనసాగుతున్నదని క్యాంప్ ఇన్‌ఛార్జీ డాక్టర్ ఎం. మనోజ్‌రెడ్డి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.మాధవి తెలిపారు. గత నెల 19 వ తేదీన ప్రారంభమైన ఈ కంటి వెలుగు కార్యక్రమానికి స్థానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించిందన్నారు. గత నెల 19 వ తేదీ నేటి వరకు 1986 మందికి నేత్రాల పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 921 మంది కంటి అద్దాలు, మందులు పంపిణి చేశామని వారు తెలిపారు. జూన్ 30వతేదీ వరకు ఈ కంటి వెలుగు శిభిరం కోనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ శిభిరంలో ఆప్టోమెట్రిస్ట్ టి. రాజు, డిఇఒ అమ్రిన్‌సుల్తానా, ఎఎన్ఎం పద్మ, ఆశావర్కర్లు శ్రీదేవి, ఉమా, అనురాధ సేవలు అందిస్తున్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల జయకేతనం

పతకాలు సాధించిన కరాటే విద్యార్థులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: వైజాగ్‌లో ఈ నెల 9 నుండి 12 వరకు జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 సిఎం కప్ పోటీల్లో బాలాపూర్ మండలంలోని ఆకాంక్ష గ్రామర్ స్కూల్‌కు చెందిన కరాటే విద్యార్థులు జయకేతనం ఎగుర వేసి పలు పతకాలు సాధించారు. వివిధ దేశాల నుండి కరాటే క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలకు ఇండియన్ షాటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ తరపున వెళ్ళిన విద్యార్థులు శరత్, రాకేష్, రతన్ బోస్, శివ గణేష్‌లు బంగారు పతకాలు, శ్రీకర్, చేతన్ భగత్, రామ్‌చరణ్ వెండి పతకాలు సాధించారు.

వృద్ధులకు ఉచిత కన్సల్టేషన్

నిజాంపేట్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఎస్ఎల్‌జీ ఆసుపత్రిలో 50సంవత్సరాల పైబడిన వారికి ఉచిత కన్సల్టేషన్ సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు సోమవారం పత్రికా ప్రటకనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ 40-50 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కానీ వీరిలో చాలా మంది వైద్య పరీక్షలకు అయ్యే ఖర్చుకు భయపడి వెనకాడుతారని, అలాంటి వారికి తమ ఆసుపత్రిలో ఈనెల 13 నుంచి 18వరకు ఉచిత కన్సల్టేషన్ సేవలు అందిస్తున్నామన్నారు. అదే విధంగా గుండెకు సంబందించిన బిపి, బీఎంఐ, జీఆర్‌బిఎస్, ఈసీజీ, 2డిఎకో, టీఎంటీ పరీక్షలు కూడా ఉచితంగా చేస్తామన్నారు. అంతే కాకుండా అవసరమైన మిగితా పరీక్షలు 15శాతం నుంచి 20శాతం వరకు రాయితీ ఉంటుందని,ఒకవేళ శస్త్ర చికిత్సలు అవసరమైన వారికికూడా 15శాతం రాయితీ అందిస్తామని తెలిపారు.

వాలెంటెన్స్ డేను బహిష్కరించాలి

భజరంగ్‌సేనా ప్రతినిధులు

గోషామహల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: విదేశీ సంస్కృతి అయిన వాలెంటైన్స్‌డే ను ప్రతి ఒకరు బహిష్కరించాలని తెలంగాణ భజరంగ్ సేనా ఆధ్వర్యంలో గ్రీటింగ్ కార్డులను దగ్ధం చేశారు. సోమవారం ఎంజె మార్కెట్ చౌరస్తా వద్ద భజరంగ్ సేనా అధ్యక్షులు శివ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,మహిళా కార్యదర్శి రంజనీ,సలహాదారులు రంజనీకాంత్,సిటి కార్యదర్శి శ్రీనివాస్‌గుప్త, రాజేందర్,మనోజ్,గోపాల్,అశీష్,కాజల్,దీరజ్ తదితరులు గ్రీటింగ్‌కార్డులను దగ్ధం చేశారు. ఫిబ్రవరి 14వ జరుపుకునే వాలెంటెన్స్‌డేను నిరసిస్తూ భజరంగ్ సేనా నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇలాంటి సంస్కృతిని వ్యాపారస్తులు కూడా ప్రొత్సహించవద్దని కోరారు.

సత్యనగర్‌లో సమస్యలు పరిష్కారిస్తాను: ఎమ్మెల్యే కాలేరు

స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజక వర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం నల్లకుంట డివిజన్‌లోని సత్యనగర్‌లో వివిధ శాఖల అధికారులు, ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో స్థానిక ప్రజలు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. పాదయాత్రలో ఎమ్మెల్యే వృద్దులను కలిసి ఆప్యాయంగా పలకరించారు. యోగ క్షేమాలను, పెన్షన్‌లు వస్తున్నాయా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ సత్యనగర్‌లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా 40 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపడుతున్నామని చెప్పారు. కమ్యూనిటి హాల్‌లో అవసరమైన సదుపాయాలను కల్పిస్తామని, షెడ్డు నిర్మాణం చేపడతామని, పాడైపోయిన బోర్లును తన సొంత డబ్బులతో మరమ్మత్తు చేయిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సన్యాసిరావు, భావన, సువర్ణ, దివ్యా, నరేందర్, సాయిబాబా, బిఆర్ఎస్ నాయకులు దిడ్డి రాంబాబు, బస్తీ అధ్యక్షుడు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌తోనే సంపూర్ణ ఆరోగ్యం వస్తుంది

స్వచ్ఛ భారత్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం విజయవంతం కావాలం టే పేద ప్రజలను భాగస్వామ్య చేయాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. సోమవారం డివిజన్‌లో ఆమె స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై మహిళలతో చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పచ్చని పరిసరాలు ఏర్పడతామని, అందరికి మంచి ఆరోగ్యం లభిస్తుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

దేవర కరుణాకర్ జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో పాల్గొన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : జనహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం గుడిమల్కాపూర్ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో స్వర్గీయ దేవర కరుణాకర్ జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరాన్ని నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రి, సేవా భారతి సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సంద్భంగా దేవర కరుణాకర్ చితప్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్, జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి స్థానిక నాయకులు దేవర వంశీ, డిజ్వర్‌సింగ్, అన్నూయాదవ్, రాధాకృష్ణ, వినేష్ సింగ్, నామ యాదగిరి, కట్ల అశోక్, కట్ట నర్సింగ్, మురళీ కృష్ణ, శ్రీకాంత్‌సాగర్, అశ్విన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటు పడాలి

నార్సింగి చౌరస్తాలో బీజేపీ ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్

నార్సింగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మయ్యేలా బీజేపీ నాయకులు పని చేయాలని ఆ పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని 138-139 బూత్‌లో ఉన్న సమస్యలపై స్థానిక నాయకులంతా కలిసి చర్చించుకున్నారు. మంచినీటి ఎద్దడి, గండిపేట్ జలాశయం గేట్లు ఎత్తే సమయంలో మంచిరేవుల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, భూగర్భ డ్రైనేజి వంటి సమస్యలను పరిష్కరించేలా నార్సింగి మున్సిపల్ అధికారులు, పాలకులపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. అవసరమైతే స్థానిక ప్రజలందరిని కలుపుకొని సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు చేయాలని తెలిపారు. ఇప్పటి నుంచి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల ఇబ్బందులు దూరం చేయడంపైనే పని చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా మన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, అధ్యక్షులు బీరప్ప, కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతి యాదవ్, బూత్ అధ్యక్షులు రాజేశ్వర్, నాయకులు గోవందిగారి శివరాజ్, అనిల్, కిరణ్, చెన్నయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్వింబాబ్వే ట్రేడ్ కమిషనర్‌గా డాక్టర్ రవికుమార్ పనస

రవికుమార్‌కు నియామకపత్రం అందజేస

ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి

డిసికి వినతి పత్రం అందిస్తున్న నేతలు

అల్వాల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: వేతనంలో కోతలు పెడుతుండంతో పాటుగా పిఎఫ్ ఇఎస్ఐ ఊసు లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవవాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు బిజెపి నేతలుతో కలిసి డిసి నాగమణికి వినతి పత్రం అందించడం జరిగింది. సోమవారం బిజెపి సీనియర్ నేతలు దండుగుల వెంకటేష్ క్రిష్ణారెడ్డి ఇతర నేతలుతో కలిసి కాంట్రాక్ట్ కార్మికులు డిసిని కలిశారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లులో స్ట్రీట్ లైట్స్ రోజు వారి నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీ సాయి కీర్తన ఎంటర్ ప్రైజస్ చేపడుతోంది. దీని యజమాని ధనంజయ కాగా మూడు డివిజ న్లులో 9 మంది పని చేస్తున్నారు. నిబంధనలు ప్రకారం ఒక్కొరికి వేతనం 18వేలు రూపాయలు కాగా 3వేలు కోత కోసి 15వేలు మాత్రమే ఇస్తున్నా రని కాంట్రాక్ట్ ఉద్యోగులు డిసి దృష్టికి తెచ్చారు. ఆరోగ్య భద్రతకు సంబంధించి ఇఎస్ఐ విభాగానికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించడం లేదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నేతలు మల్లిఖార్జున్ గౌడ్ శేఖర్ లక్ష్మణ్ గోపి శ్రీనివాస్ రావు అనీల్ నాగరాజు ఆనంద్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్లేమ్‌లెస్ కుకింగ్ పోటీలు

చిన్నారుల తల్లిదండ్రులతో స్కూల్ ఫౌండర్ నీలిమ, కో-ఫౌండర్ చక్రీజాక్సన్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: కొత్తపేటలోని ఆర్టిస్టి క్లిక్ ది ప్రీ స్కూల్‌లో ఫ్లేమ్‌లెస్ కుకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో చిన్నారుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల కూరగాయలతో నిప్పు లేకుండా వంటకాలను చేశారు. ఇందులో ప్రతిభకనబర్చిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులను పాఠశాల ఫౌండర్, ప్రిన్సిపాల్ ఎం.నీలిమ అందజేశారు. ఈ సందర్భంగా ఎం.నీలిమ మాట్లాడుతూ ప్లేమ్ లెస్ కుకింగ్‌తో చేసిన వంటకాలు తినడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్ననాటి నుంచే విద్యార్థులకు ఎంతో విజ్ఞానం, నైపు ణ్యత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఫౌండర్ చక్రీజాక్సన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేయర్ విజయలక్ష్మికి కార్పొరేటర్ అభినందన

ఉప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పదవీ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం జరి గిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నగరాభివృద్ధికి మేయర్ విజయలక్ష్మి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చిలుకానగర్ డివిజన్‌కు మాడల్ స్మశానవాటికకు నిధులు కేటాయించి స్థాని కులకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. నగరాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు మేయర్ చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, బాలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలను కాపాడడమే పోలీసుల కర్తవ్యం : ఎసీపీ సుధీరెడ్డి దామోదర్ రెడ్డి

ఏసీపీ దామోదర్‌రెడ్డిని సన్మానిస్తున్న రాజ శేఖర్‌రెడ్డి, చౌకి రవి

మలక్‌పేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: శాంతి భద్రతలను కాపాడడమే పోలీసుల కర్తవ్యం అని మీర్ చౌక్ ఎసీపీ సుధిరెడ్డి దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా పదవీ భాధ్యతలు చేప ట్టిన సందర్భంగా ఓల్డ్ మలక్‌పేట్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవి దంగా ఓల్డ్ మలక్‌పేట్ ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, తులసి కుమార్, రామచంద్ర స్వామి దేవాలయం మాజీ మాజీ చైర్మన్ బాబు, ఎసీసీ దామోదర్‌రెడ్డి కి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ పీస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.నారాయణ రెడ్డి, కార్యదర్శి వేమూరి విజయకుమార్, సి.రాజారావు గౌడ్, కె.శివరాజ్, రామకృష్ణ, మదన్ మోహన్‌రెడ్డి, ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ పరిధిలో పట్టుబడిన వాహనాల వేలం

ఉప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : రాచకొండ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలంపాట నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాచకొండ కమీషనరే ట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో సంబంధించిన వీధులలో వదిలివేయబడిన ద్విచక్ర, తిచక్ర వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకుని అంబర్‌పేటలోని రిజర్వ్ హెడ్‌కార్టర్స్‌లో ఉంచినట్లు తెలి పారు. వీటిని ఈనెల 20వ తేదిన బహిరంగ వేలం నిర్వహిస్తామని, వేలంలో పాల్గొనే వారు ఈనెల 17, 18 తేదితలో కార్ హెడ్‌క్వార్టర్ అంబర్ పేరెడ్‌గ్రౌండ్‌లో అడిషనల్ డిసిపి అనుమతితో వాహనాలు పరిశీలించుకోవచ్చని తెలిపారు.

రవీంద్రభారతిలో భారత్ నిర్మాణ్ సంఘ్ ఆధ్వర్యంలో సరోజీని నాయుడు జయంతి పురస్కరించుకొని మహిళలను సత్కరిస్తున్న అమృత్‌కుమార్ జైన్

అటల్ బిహారివాజ్ పౌండేషన్ ద్వారా మహిళలకు చేయూత

కార్యక్రమంలో మాట్లాడుతున్న కావ్యకిషన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: అటల్ బిహా రీవాజ్‌పాయి ఫౌండేషన్ (ఎబివి) ద్వార సికింద్రా బాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంతో మంది మహిళలకు ఆర్థి కంగా ఎదిగేందుకు చేయూత నిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకట్ల హరి ఆధ్వర్యంలో మాణికేశ్వరీనగర్ బస్తీలో ఎబివి ఫౌండేషన్ మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత స్కిల్ సెంటర్‌ను కావ్య కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కావ్య కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూత నిచ్చే కార్యక్రమంలో భాగంగా మంత్రి కిషన్‌రెడ్డి కృషితో స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి మేకల సారంగ పాణి, కృష్ణమూర్తి, రాజశేకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, రాజేశ్వర్ రావు, ప్రకాష్ గౌడ్, గండి కోట నర్సింహ్మ, అజయ్‌ముదిరాజ్, కన్నం వేణు, భరత్, ఎల్ల య్య, అయప్పరెడ్డి, చరణ్, ఇద్దయ్య, ఈశ్వరయ్య, కె.వై.యాదయ్య పాల్గొన్నారు.

అమర్నాథ్‌ని మంచులింగ దివ్య దర్శనం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో అమర్నా థ్‌ని మంచులింగ దివ్య దర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభి నందనీయమని ఎమ్మె ల్సీ బొగ్గారపు దయా నంద్‌గుప్తా పేర్కొ న్నారు. అమర్నాథ్‌ని మంచులింగ దివ్య దర్శనం పోస్టర్ను సోమవారం కొత్తపేటలోని ఎమ్మెల్సీ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు దివ్యదర్శనం చేసుకోవచ్చన్నారు. లేజర్ షో, యోగానుభూతి, సైన్సు, ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన, తదితర ప్రదర్శనలు కూడా ఉంటాయని తెలిపారు. శివ భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా, బిఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్, నాయకులు బొగ్గరపు శరత్‌చంద్ర, బొగ్గరపు వరుణ్‌చంద్ర, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్

హాథ్ సే హాథ్ జోడో యాత్రలో అనిల్ కుమార్ యాదవ్

ధర్నాచౌక్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: మన దేశం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మని నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాద వ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవ ర్గంలోని కవాడిగూడ డివిజన్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భాజపా వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాజపా అధికారంలోకి వచ్చిన తరువాత దేశ వ్యాప్తంగా నిరుద్యోగం, అధికధరలు వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని ఆరోపించారు. మన దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవే ట్ పరం చేస్తూ, ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న భాజపాకు రానున్న ఎన్నికల లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌లు కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు వి.డి.కృష్ణ, సాయిబాబా, రుషికేశ్వర్, పాశం అనిల్ కుమార్‌యాదవ్, గుర్రం శంకర్, మేడి సురేష్, మధుమతి, రాహెల్, ఎస్.బబ్లూ యాదవ్, మహేష్, సంగప్ప, విజయ్ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న కావలి గణేష్

దుండిగల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఓ పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సహాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మహ్మద్ పటేల్ దంపతుల కుమార్తెకు ఇటీవలే వివాహం నిశ్చయమైంది. నిరుపేద కుటుంబానికి చెందిన మహ్మద్ పటేల్ తన కుమార్తె వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడనే విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పెళ్ళి కుమార్తె తల్లిదండ్రులు గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహానికి తనవంతు సహయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్గి ఉండాలి

టిటీఐ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ

తార్నాక, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్గిఉండాలని ఉండాలని టిటీఐ బేగంపేట్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ సూచించారు. తార్నాకలోని ఎన్ఎంఐఎంఎస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో విద్యార్థులకు ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ ట్రాఫిక్ నయమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు భాద్యతగా వ్యవహరిస్తూ ఇతరులు కూడా నియమాలు పాటించేవిదంగా చూడాలన్నారు. వాహనాలు ఉండి 18 సంవత్సరాలు నిండి లైసన్స్ లేకుండా వాహనాలు నడుపడం నేరం అన్నారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

దేశం గర్వించేలా యువత ఎదగాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత

ధర్నాచౌక్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: దేశం గర్వించేలా యువత కష్టపడి ఉన్నత స్థాయికి రావాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత పిలుపునిచ్చారు. సోమవారం స్వామి వివేకానంద చికాగో వెళ్లే ముందు హైదరాబాద్‌కు వచ్చిన రోజు ఫిబ్రవరి 13 అయిన సందర్భంగా రామకృష్ణమఠంలోని వివేకానంద హ్యూమన్ ఎక్స లెన్సీ హాలులో యువజన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై సుమలత మాట్లాడుతూ నా పిల్లలలో ఎవరైనా ఆకుపచ్చ సంతకం చేయాలని ఆశించారని, తాను ఆకుపచ్చ సిరాతో సంతకం చేస్తూ ఉంటే ఆయన ఎంతో ఆనందపడేవారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి తండ్రుల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా కృషి చేయాలని సూచించారు. మనిషి పుట్టుకకు పర మార్థం ఉందని, ప్రపంచంలో మనిషి జీవించాలంటే నైతిక విలువలు కలిగి ఉండాలని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం. 44/EE/DIV-19/SLPZ/GHMC/2022-23, తేదీ: 13.02.2023

ప్రణుల సంఖ్య: 1నెం. సివిల్ పనులు, అంచనా విలువ (రూ.లక్షలలో): 25.50, డౌన్‌లోడింగ్‌కు ప్రారంభ తేది/ముగింపు తేది మరియు సమయము: 14.02.2023న మ.1.00గం.ల, 17.02.2023న మ.1.00గం.ల వరకు మాత్రమే, అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-19, GHMC, శ్రీ యు.రాజేకుమార్, 99635-50654. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, (SLPZ), GHMC.

DIPR.No.12508-PP/CL/Advt/1/2022-23 తేదీ: 13.02.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

నిట్ నెం. 117/EE.14/GHMC/2022-23, తేదీ: 13.02.2023

పనిపేరు: GHMC,KZ,డివిజన్-14 యందు వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు, అంచనా విలువ/ECV (రూ. లక్షలలో): 86.80, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేదీ/సమయం: 14.02.2023న మ.3.300గం.లు, 23.02.2023న మ.3.300గం.లు, పేరు మరియు అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-14, GHMC,5వ అంతస్తు, జోన్స్ పార్కింగ్ కాంప్లెక్స్, ఆబిడ్స్, హైదరాబాద్, నెం. 9989930428. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.inb పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC.

DIPR.No.12513-PP/CL/Advt/1/2022-23 తేదీ: 13.02.2023

టీడీపీని బలీయమైన శక్తిగా రూపొందించుకుందాం

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో టీడీపీ నేతలతో చర్చిస్తున్న సాయిబాబా

ధర్నాచౌక్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయి నుండి ఒక బలీయమైన శక్తిగా రూపొందించుకుందామని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరించి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞా నేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షతన జరగబోయే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాలలోని అన్ని డివిజన్ల వారీగా ఇంటింటికి తెలుగుదేశం ఏ విధంగా నిర్వహించాలో నాయకులతో చర్చించి, కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, ఎస్.ప్రకాష్, ఎ.బి.ఆర్.మోహన్, జోగిందర్‌సింగ్, సత్యనారాయణ, శ్రీనివాస్, యాదగిరి, మహిళా నాయకులు సి.హెచ్ విజయశ్రీ, కొర్రా దేవి పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో నిర్లక్ష్యమేలా : కాంగ్రెస్

ఉప్పల్ సర్కిల్‌లో పలు డివిజన్లలో సమస్యలను అధికారులకు విన్నవిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్‌లో పలు డివిజన్లలో సమస్యలు పరిష్కరిం చడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నా రని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ డిసి అరుణకుమారి, జలమండలి జిఎం సంతోష్‌కుమార్‌లను కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి, పిసిసి ప్రతినిధి మేకల శివారెడ్డి, బ్లాక్ కార్యదర్శి సుర్వి మురళీగౌడ్, ఎం.డి.షపీ, అకారపు అరుణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాలరాజు, తవిడబోయిన గిరిబాబు, ఈగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్‌లో ఏ కాలనీలో చూసినా సమస్యలు రాజ్యమేలుతున్నాయని, నగరాభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయిస్తు న్నామని చెబుతున్నా ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. జోడో యాత్రలో పలు సమస్యలు గుర్తించినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేయాలని సూచించారు. కలుషిత జలాల సమస్యలు అరికట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బాలయ్య, శ్రీకాంత్ యాదవ్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సందీప్, భాస్కర్, సంతోష్‌రెడ్డి, ఎం.డి.గౌస్, ఎం.డి.అనిఫ్, ఎం.డి.మునాన్, ధర్మేందర్‌నాయక్, వాసు, షబ్బీర్, సత్యం, అమర్, ప్రశాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబీ తదితరులు పాల్గొన్నారు.

నన్ను పెళ్లి చేసుకో.. దయ్యాన్ని తరిమేసి కొత్త జీవితానిస్తా

యువతిని మోసం చేసిన దర్గా ఇన్‌చార్జి.. లంగర్‌హౌస్ పీఎస్‌లో బాధితుల ఫిర్యాదు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : అనారోగ్యంతో ఓ యువతి బాబాను ఆశ్రయిస్తే.. నన్ను పెళ్లి చేసుకో దయ్యాన్ని వదిలించి నీకు కొత్త జీవితానిస్తా అంటూ నమ్మబలికాడు ఓ ప్రభుద్దుడు. మూడో పెళ్లికి సిద్దమైన దొంగబాబా గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చేరాడు. విషయం గుట్టురట్టు కావడంతో బాధితులు లంగర్‌హౌస్ పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా ఏ.ఎస్ పేట రహ్మతుల్లా దర్గా ఇన్‌చార్జి హఫీజ్ పాషాకు గతంలోనే రెండు పెళ్లిల్లు చేసుకున్నాడు. ఇతను రహ్మతుల్లా దర్గాలో ఉంటూ దయ్యాలు, భూతాలు వదిలిస్తానంటూ ఇతని దగ్గరికి వచ్చిన వారిని నమ్మబలికించి భూతవైద్యాలు చేసేవాడు. టోలిచౌకికి చెందిన యువతి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంటే కుటుంబ సభ్యులు ఆ యువతిని ఏ.ఎస్.పేట రహ్మతుల్లా దర్గాకు తీసుకెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగ బాబా యువతికి దయ్యం పట్టిందని, నాకిచ్చి పెళ్లి చేస్తేనే దయ్యం వదులుతుందని కుటుంబ సభ్యులతో నమ్మబలికాడు. ఇది నమ్మిన కుటుంబ సభ్యులు చేసేదేమిలేక హఫీజ్ పాషాతో పెళ్లికి ఒప్పుకున్నారు. ఈనెల 11న టోలిచౌకిలోని ఓ ఫంక్షన్‌లో పెళ్లి చెసుకుంటా నని చెప్పడంతో యువతితో కలిసి కుటుంబ సభ్యులు ఫంక్షన్‌హాల్‌కి వచ్చారు. ఎంత సేపటికి హఫీజ్ పాషా ఫంక్షన్‌హాల్‌కి రాకపో వడంతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు. కుటుంబ సభ్యులు హఫీజ్ పాషాకు గతంలోనే పెళ్లి జరిగిందని తెలపడంతో బాధిత యువతి కుటుంబ సభ్యులు లంగర్‌హౌస్ పోలీసులను ఆశ్రయించారు. కేసునమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు చేస్తున్నారు. ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఇతని విడిపించేందుకు తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రయత్నించడం కొసమెరుపు.

ట్రేడ్‌లైసెన్స్ జారీలో అక్రమాలు

గడ్డిఅన్నారం కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ట్రేడ్ లైసెన్స్ జారీ విషయంలో సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని గడ్డిఅన్నారం కార్పొరేట ర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్య ంలో ట్రేడ్‌లైసెన్స్ డ్రైవ్ కార్యక్రమాన్ని మధురపురి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ట్రేడ్‌లైసెన్స్ జారీ చేయడంలో సంబంధితశాఖ అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని తెలిపారు. లెక్కపత్రం లేకుండా అధికారులు గడ్డిఅన్నారం డివిజన్లోని హాస్టల్ నిర్వాహకుల వద్ద డబ్బులు దొచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జోనల్‌కమిషనర్ పంకజ దృష్టికి తీసుకువెళ్లి ఆకతోకలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి లైసెన్స్ ఆఫీసర్ రంజిత్, అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ బసంత్, శానిటేషన్ సూపర్వైజర్ బుచ్చయ్య, ఎస్ఎఫ్ఏ పండు, సంజీవ్‌రెడ్డి, యాకయ్య, శ్రీనివాస్, టీంకు, శశాంక్ పాల్గొన్నారు.

బస్తీలు, ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా

4వ వార్డు లక్ష్మి నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ బస్తీలలో నెలకొన్న సమస్యలు, ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రముఖ నాయకుడు, ఎస్.జి.ఎఫ్ చైర్మన్ ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం కంటోన్మెంట్ 4వ వార్డు లక్ష్మి నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్మి నగర్‌లో బొడ్రాయి ఏర్పాటుకు, నల్లపోచమ్మ ఆలయ ధ్వజ స్థంబం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆయా బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సం బంధిత అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిషా ్కరం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు అశోక్ కుమార్, బస్తీ పెద్దలు వినోద్‌కుమార్, నర్సింగ్, సత్య నారాయణ, సుధాకర్, సునీల్, శ్రీకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

యురాలోజి రోగులకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం

జంపన ప్రతాప్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: కిడ్నీ,మూత్రా శయం, కిడ్నీ క్యాన్సర్ వంటి వ్యాదులతో వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించేందుకు యురాలోజిస్ట్ డాక్టర్లు ముందుకు రావడం అభినంద నీయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, వి.ఆర్. ఆసుపత్రి ఎండి నంద కిషోర్‌లు తెలిపారు. సోమవారం బోయిన్‌పల్లిలోని వి.ఆర్. ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన యురాలోజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ క్రిష్ణ కార్తీక్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయిన్‌పల్లి ప్రాంతంలో యురాలోజి డాక్టర్ల కొరత ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి సమ యంలో డాక్టర్ ఆయన

కంటి వెలుగు వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ బాల్‌రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న చైర్మన్ బి.కొండల్ రెడ్డి

అంధత్వ నివారణకు కంటి వెలుగు : చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: కంటి సమస్యల నివారణకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యసేవలు అందించి మందులు, కంటి అద్దాలు అందజేస్తుందని ఈ అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని 9వ వార్డులో సోమవారం ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని చైర్మన్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగులో ప్రజలు పాల్గొని వైద్యసే వలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు స్థానిక మున్సిపల్ కమిష నర్ ఎ. సురేశ్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, క్యాంపు కో ఆర్డినేటర్ డి. శ్రీనివాసులు, కంటి వైద్య నిపుణులు ఉమామహేశ్వర్‌రావు, దీప్తి, సాయి, శివ, సురేశ్, ఉపేందర్, దేవిన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు బిఓసీడబ్ల్యు కార్డు తీసుకోవాలి

కార్మికులతో మాట్లాడుతున్న కళావతి

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ఃి భవన,ఇతర రంగాలలో పనిచే స్తున్న కార్మికులు తమ సామాజిక భద్రతకై అర్హులైన ప్రతిఒక్కరు తప్పని సరిగా బిఒసీడబ్ల్యు కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కార్మికశా ఖ అధికారి కళావతి అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామంలో బిఒసీడబ్ల్యు(బిల్డింగ్ అండ్,కన్స్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్)కార్డు గురించి కార్మికులకు అవగామన కల్పించారు. కార్మికులు సామాజిక భద్రత పొందేందుకు భవన నిర్మాణ సంఒఏమ బోర్డు ద్వారా ఈ కార్డులు జారీచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్డు ద్వార విద్యా, ప్రసూతి,పెన్షన్,సహజ, ప్రమాదం వలన మరణం,అందే సహాయంను ఆమె కార్మికులకు వివరించారు. సంఘం నాయకులు మొగులయ్య, కార్మి కులు శ్రీశైలం, వెంకటయ్య,అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సోమవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గూడ వెంకటస్వామి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఒకటవ వార్డులో 5లక్షల వ్యయంతో సిసి రోడ్డును ప్రారంబించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో సిసి రోడ్డుల ను మంజురు చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫిజ్, ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ జబ్బార్, చంద్రబాబు, మాణెయ్య, మోతిలాల్, శేఖర్, శివరాజ్, సత్యం పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లీరన్నస్వామికి పూజలు

పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో గల ఎల్లీరన్నస్వామికి శివ స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిశేఖం, భిల్వార్చణ కార్యక్రమాలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే ఎల్లీరన్నస్వామిని ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, బాల్‌రాజు. బుగ్గయ్య, వీరేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

కొడంగల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ఃి కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు.ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు.మొదటి రోజు ప్రజావాణిలో రెండు దరఖాస్తులు రావడం జరిగిందని ఒక పిటిషన్ అక్కడే తీర్మానం చేయడం జరిగిందని,రెండవది అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి సరిచేయడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కొందుర్గు, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 14వ తేదిన ఉదయం 11 గంటలకు ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన మండల పరిషత్ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు ఎల్గనమోని అంజయ్యయాదవ్, జడ్పీటీసీ సభ్యురాలు ఎదిరా రాగమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని వివరించారు. అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో యుక్తంగా తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. మండల ప్రాదేశికా సభ్యులు, సర్పంచులు అందరూ సకాలంలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అసైన్డ్ భూములకు పాసుపుస్తకాలు ఇవ్వండి

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ఃి బొంరాస్‌పేట్ మండలం కోత్తూర్ గ్రామంలోని 360 సర్వేనంబర్‌లో ఉన్న అసైన్డ్ భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ తహసీల్దార్ షర్మిలకు దళిత, ప్రజాసం ఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోత్తూర్ గ్రామంలో 360 సర్వేనం బర్‌లో 3వందల ఎకరాల భూమికి గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిం దని, డిజిటల్ పట్టాలు వచ్చిన తర్వత 3వందల ఎకరాల అసైన్డ్ భూమి లో 160మంది రైతులు ఉండగా అందులో 130 మందికి మాత్రమే డిజి టల్ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన 30మంది రైతులను పెండింగ్‌లో పెట్టడం జరిగిందని,గతంలో తహసీల్దార్‌తోపాటు జిల్లా కలెక్టర్‌కు అనేక సార్లు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. కానీ నేటికి సమస్య పరిష్కరం కాలేదని ఈ విషయంను త్వరగా పరిష్కరించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చివారికి న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరడం జరిగిందన్నారు. కోత్తూర్ చంద్రయ్య కుల హక్కు ల పోరాటసమితి, లక్ష్మయ్య ఉమ్మడి జిల్లా కెఎన్‌పిఎస్,చంద్రయ్య కెఎ న్‌పిఎస్,ప్రవీణ్ కుమార్ పాల్గోన్నారు.

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు అన్నదానం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌యాదవ్

తాండూరు, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) : తాండూరు పట్టణానికి చెందిన సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్‌యాదవ్ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు, శివస్వాములకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం నుండి మూడు రోజుల పాటు భక్తులకు, శివస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంత్రం 7గంటలకు శివ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత 8సంవత్సరాలుగా శ్రీశైలంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఉదయం శంకర్‌యాదవ్ తన తండ్రి హన్మయ్య, కుమారుడు అభినవ్, స్నేహితులతో కలిసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గంగాధర్ స్వామి, వికారాబాద్ జిల్లాకు చెందిన వాస్తు జ్యోతిష్యులు విశ్వం పంతులు బృందం ఆశీర్వచనాలు తీసుకొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, బంటారం మాజీ ఎంపీపీ రాములు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, మిత్రబృదం సభ్యులు జొన్నల వినోద్‌కుమార్, కుర్వ మనోహర్, ప్రేమ్ కుమార్, బంటు మల్లప్ప, అరవింద్, ప్రేమ్‌కుమార్, వేణుగోపాల్,మల్‌రెడ్డి, మల్లేష్, విట్టల్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పోటీపరీక్షల పుస్తకాల పంపిణీ

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న మాధవరెడ్డి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ గ్రంథాలయానికి పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలను బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కందకట్ల మాధవరెడ్డి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ కొనసాగుతుండటంతో నిరుద్యోగులు, విద్యార్థులు గ్రూపు-1, 2, 3, 4, ఇతర పోస్టుల కు ధరఖాస్తు చేసుకొని పరీక్షలు రాయడానికి సన్నద్ధమవుతున్నారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలు తక్కువగా ఉండటంతో సహాయ గ్రంథపాలకురాలు విజయలక్ష్మి చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన పోటీపరీక్షల, విజ్ఞా న సంబంధమైన పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయానికి వితరణ చేశారు. పర్యావరణ పుస్తకాలు, విపత్తునిర్వహణ, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, అర్థెమెటిక్, రీజనింగ్, తెలంగాణ విధానాలు, గ్రూపు-4, ఆధునిక భారతదేశం, గవర్నెన్స్ తదితర పుస్తకాలను మాధవరెడ్డి గ్రంథాయాలనికి అందించారు. రె ండు సంవత్సరాల క్రితం కూడా గ్రంథాలయానికి పలు పుస్తకాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, సామాజిక అవగాహన కార్యక్రమాలతో ప్రజలను చైతన్య పరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసుగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మేకల నర్సి ంగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డులో మంటలార్పిన ఫైర్‌సిబ్బంది

చైర్‌పర్సన్, కమిషనర్ పరిశీలన

డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న కమిషనర్ వేమనరెడ్డి

ఘట్‌కేసర్, ఫి బ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్‌యార్డులో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. పట్టణంలో సేకరించిన చెత్తను మున్సిపల్ కార్మికులు సర్వేనంబర్ 152లోని డంపింగ్‌యార్డ్‌కు తరలించి చెత్తతో ఎరువుల తయారీ చేసేందుకు తడి, పొడి చెత్తలను వేరుచేస్తున్నారు. ఇక్కడ చెత్త పెద్దఎత్తున పేరుకుపోవడంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని చెత్త దగ్ధం అవుతుండగా ఫైర్‌కు సమాచారం అందించారు. ఈమేరకు హెచ్‌పిసీఎల్ నుంచి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పివేశారు. జేసీబీతో చెత్తను వేరు చేయించి మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జ ంగయ్యాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డిలు చేరుకొని డంపింగ్‌యార్డును పరిశీలించి మంటలు రావడానికి గల కారణాలు తెలుసుకున్నారు.

ప్రమాదవశాత్తు బావిలోపడి వ్యక్తి మృతి

దౌల్తాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ఃి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు బావిలోపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్ఐ రమేష్ కుమార్,మృతుడి కుమారుడు లాల్‌సాబ్ తెలిపినవివరాల ప్రకారం ఈర్లపల్లి గ్రామానికి చెందిన ఎండి మహమూద్ సోమవారం మధ్యా హ్నం సమయంలో తన కొడుకైన ఎండి లాల్‌సాబ్‌తో కలిసి చేపలు పట్టడానికి గ్రామ సమీపంలో ఉన్న యాతల్‌గడ్డ బావికి వెళ్ళాడు.అక్కడ చేపటు పట్టేందుకు ఎండి మహమూద్ బావిలోకి బావిలోకి దిగగా కాలుజారడంతో బావిలోని నీటిలో మునిగిపోయాడు. అక్కడే ఉన్న మృతుడి కుమారుడు లాల్‌సాబ్ గమనించి గ్రామంలోకి వచ్చి తెలిసినవారికి జరిగిన విషయం చెప్పి వారిని బావి దగ్గరకు తీసుకువెళ్లాడు. అక్కడికి చేరుకున్న వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి కోసం బావిలో గాలింపు చేపట్టారు.

స్టడీ మెటీరియల్స్‌ను అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

పూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని బుయ్యని మనోహర్‌రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు గంగాధర్‌గౌడ్,భాస్కర్‌రెడ్డిలు పేర్కొన్నారు.డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి అండ బాటులో లేనందున సోమవారం బిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పూడూరు మండలం ఎన్కెపల్లి శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం నిర్వహించే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు బిఎంఆర్ ఫౌండేషన్ అందించే ఈ గైడ్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,నాయకులు సిరాజ్,మధు,పాఠవాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

పూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని కాంరగెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనేవ్యక్తి గుండుపోటుతో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆదేశానుసారం పార్టీ నాయకులు మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజిరెడ్డి, భూపతిరెడ్డి,గోవార్ధన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం నిర్లక్ష్యానికి గురైంది

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడా రవి

షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) : గత 7, 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక, బదిలీలు లేక చాలా నిరాశ చెందారని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎన్నికల రాబోతుండటంతో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి మద్దతుగా షాద్‌నగర్ నియోజకవర్గంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాపన్నగారి మాణిక్యరెడ్డికి మద్దతుగా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పాడి ప్రచారం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా తన ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్, షాబాద్ మండలాల్లో, రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలో కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత 7, 8 సంవత్సరాల నుంచి విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని, బదిలీలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన పోరాటం వల్లనే ఈ మధ్యనే ఉపాధ్యాయ ఎన్నికల షెడ్యూల్ రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో సరియైన ఉపాధ్యాయుల నియామకాలు లేక విద్యార్థులకు సహితం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నామని అన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ మున్సి పల్, ఎయిడెడ్, గురు కులాలు, మోడల్స్ స్కూల్స్‌గా వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్నాయని, కేజీబీవీ ఉపాధ్యాయులచే వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతు నేడు విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు అన్ని పరిష్కారం అవ్వాలంటే నిజాయితీగా పనిచేసే నాయకుడు మన టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారికి మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు కె.వెంకటయ్య, జి.శివారెడ్డి, ఎన్.నర్సింహులు, మండలాల బాధ్యులు బి.కృష్ణయ్య, బి.సత్యం, వలిగి కృష్ణ, పి.శేఖర్‌గౌడ్, రాజ్‌కుమార్, రాజేశ్వరి, అరుణ, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఉపకారాలను మరువకు..

షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

పిల్లల జీవితానికి తల్లిదండ్రులు మూలస్తంభం, కానీ ఈరోజుల్లో పిల్లలు తల్లిదండ్రుల ఆధరణను మరిచిపోతున్నారు. వారు మమ్మల్ని పెంచారని మర్చిపోతారు. వారు జీవితాంతం మన కోసం కష్టాలు పడ్డారనే విషయాన్ని మరిచిపోతున్నారు. సంత్ శ్రీ ఆశారాంజీ బాపు గత 17సంవత్సరాలుగా తల్లిదండ్రుల పూజా దినోత్సవాన్ని జరుపుకోవడానికి సమాజానికి యావత్ దేశానికి స్ఫూర్తిని అందించారు. సోమవారం షాబాద్ మండలం పీఆర్ఆర్ స్టేడియంలో సంత్ శ్రీ ఆశారామ్ జీ ఆశ్రమం శంషాబాద్ ఆధ్వర్యంలో అమ్మానాన్న పూజా కార్యక్రమం నిర్వహించబడింది. అందులో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పూజలు చేసి, హారతి ఇచ్చి, తిలకం వేసి ప్రదక్షిణలు చేసి, ప్రసాదం తినిపించి వారు చేసిన ఉపకారాన్ని మనసారా అర్థం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఈరోజుల్లో ఫిబ్రవరి 14 సందర్భంగా పూజ్య ఆశారామ్ బాపూజీ స్ఫూర్తితో వేలాది చోట్ల ఈ అమ్మా నాన్న పూజ కార్యక్రమాలు పెద్ద ఎత్తున్న నిర్వహి స్తున్నా రు. పాఠశాలలు, సోసైటిలు, గ్రామాలు, ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్కడ పెద్ద పెద్ద హోర్డింగ్‌లు వేస్తున్నారు. సోషల్ మీడియా, వార్త పత్రికలు మొదలైన వాటి ద్వారా ప్రచారం చేస్తున్నారు. అందరిని మరిచినా నీ తల్లిదండ్రులను మాత్రం మరవకు అంటూ బాపూజీ భక్తులు ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు సందేశం ఇస్తున్నారు. ఈకార్యక్రమంలో అందరి హృదయాలు ఎంతో పవిత్ర భావంతో నిండిపోయాయి. పూజ చేసేటప్పుడు తల్లిదండ్రులు, పిల్లల కళ్లలో్ల నీళ్లు తిరిగాయి. ఈకార్యక్రమంలో ఎంతో కనువిందైన దృశ్యాలు కనిపించాయి. ఈకార్యక్రమంలో మౌంటెసరీ హై స్కూల్, నవజీవన్ హై స్కూల్, టీఎస్ మోడల్ స్కూల్, ధ్యాన హిత స్కూల్, శ్రీచైతన్య, సరస్వతి శిశు మందిర్, జిల్లా పరిషత్ హై స్కూల్ (బాయ్స్), కసూ ్తర్బాగాంధీ బాలికల విద్యాలయం మొదలగు స్కూల్స్ ప్రిన్సిపల్స్ కూడా ఈకార్యక్రమం పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అమ్మానాన్న యొక్క గొప్పతనాన్ని వారిని గౌరవించడం వలనే కలిగే లాభాలను ఎంతో అధు ్భ తంగా చెప్పారు. ఇలాంటి అధ్భుత కార్యక్రమాన్ని ఎప్పు డు చూడలేదని తల్లిదం డ్రులు విద్యార్థులు ఉన్నారు. ప్రతి సంవత్సరం 14 ఫిబ్రవరి వాలెంటైన్ డే కాకుండా అమ్మనాన్న పూజా చేస్తామని అందరూ పిల్లలు సంకల్పం చేశారు. సంత్ శ్రీ ఆ శ్రమం సంచాలకులు యగ్నేశ్వర్‌నాయుడు, పరమేశ్వర్, డా.అమరనాథ్, శరద్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులకు హారతి ఇస్తున్న విద్యార్థులు

సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ఃి బిజేపిపార్టీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో సోమవారం నాడు బిజేపి మండల అధ్యక్షులు నర్సిములు, ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రచారం చేయడం,రాష్ట్రప్రభుత్వ వైఫ ల్యంను ఎండగట్టడమే తమ ముఖ్య లక్ష్యం అన్నారు.గత నవంబర్ 26 నుండి చేపట్టిన ప్రజాగోస బీజేపి భరోసా యాత్రలో భాగంగా ఈ నెల 10 నుండి 26వ తేది వరకు చేపట్టిన యాత్ర కొడంగల్ నియోజక వర్గంలోని 74 శక్తి కేంద్రాలలోని తుంకిమెట్ల గ్రామంలో నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పాండుగౌడ్, జిల్లా నాయకులు కూర వెంకటయ్య,బాబయ్యనాయుడు, చంద్రప్ప, బుత్ అధ్యక్షులు,శక్తికేంద్ర ఇంచార్జీ నాగురావు,మండల బిజేపి నాయకులు శ్రీనివాస్, ముకుంద్, వెంకటయ్య, రమేష్,ఆశోక్ పాల్గోన్నారు.

టీచర్ మందలించడంతో విద్యార్థిని ఆత్మహత్య

బోడుప్పల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త): మార్కులు తక్కువ వచ్చాయని టీచర్ మందలించడంతో మనస్థాపం చెందిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నాగర్ కర్నూలు జిల్లా, బల్మూరు మండలం, చెంచుగూడకు చెందిన నిమ్మల రమాదేవి(17) పీర్జాదిగూడలోని శ్రీచైతన్య కళాశాలలో బైపిసి ఇంటర్ ప్రథమ సంవతస్సరం చుదువుతుంది. సోమవారం ఉదయం మార్కులు తక్కువ వచ్చాయని టీచర్ మందలించడంతో మనస్థాపం చెందిన రమాదేవి కళాశాలలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన యాజమా న్యం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి గాంధీ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి విషయం బయటికి పొక్కడంతో ఎబివిపి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల వారు కళాశాల వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు.

ఫామ్‌హౌస్ పై పోలీసులు దాడి

మద్యం, హుక్కా, నగదు స్వాధీనం

మొయినాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : పక్కా సమాచారంతో పోలీసులు మండలంలోని ఒ ఫామ్‌హౌస్‌పై దాడిచేసి మద్యం, హుక్కా బాటిల్లను స్వాదీనం చేసుకున్నారు. ఎస్ఐ లింగనాయక్ తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూలో గల బిగ్‌బాస్ ఫామ్‌హౌస్‌లో అనుమతులు లేకుండా మద్యం మరియు హుక్కా పార్టీ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో వెంటనే పెట్రోలింగ్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని ఫామ్‌హౌస్‌పై దాడి చేసి, ఎలాంటి అనుమతి లేకుండా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించి, ఆరాతీయగా నిర్వహకులు అక్కడ ఉన్న వాచ్‌మేన్‌ల విచారణలో వారిపేర్లు, బి.బి స్వామి, (34) వృత్తి వెటర్నెరి డిపార్ట్‌మెంట్ ఉప్పల్ హైద్రాబాద్‌కు చెందిన వ్యక్తి, అబ్దుల్ మజీద్, గుల్బార్గాకు చెందిన వ్యక్తి, వెల్లడించారు, ఫామ్‌హౌస్ యజమాని పరారిలో ఉన్నాడని తెలిపారు, ఎలాంటి పరిమిషన్‌లు లేకుండా వారు ఫామ్‌హౌస్ నడుపుతు, చట్టవిరుద్దమైన కార్యాకలాపాలకు పాల్పడినట్లు తెలిపారు. కింగ్ ఫిషర్ బీర్లు, బ్రీజర్‌లు, హుక్కా పాట్స్, తదితర మద్యానికి సంబందించినవి సీజ